RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



2లో

## చివరి ఓసి సీఎం రేవంత్ రెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :45 | నవంబర్ 04 సోమవారం 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ప్రభుత్వం కీలక నిర్ణయం

నేడు ఉత్తర్వుల జారీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

# ప్రత్యేక కమిషన్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం రాత్రి సమావేశమయ్యారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా.. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం అభిప్రాయపడ్డారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారమే (ఈ నెల 4) జారీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం సమీక్షించింది. ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.

బహిరంగ విచారణ కార్యక్రమాల వాయిదావెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. బీసీ సామాజిక ఆర్థిక కుల సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ నియమించాలని నిర్ణయించిన నేపథ్యంలో విచారణ వాయిదా పడింది. ఇప్పటికే బీసీ కమిషన్‌కు కుల సర్వే చేసేందుకు ప్రత్యేక కమిషన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా.. బీసీ కులగణన సర్వే బాధ్యత కూడా కమిషన్ తీసుకొంది. కాగా..

పూర్వ ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్‌లో బహిరంగ విచారణను పూర్తి చేసింది. మిగతా జిల్లాల్లో బహిరంగ విచారణ కార్యక్రమం జరగాల్సి ఉంది.

ప్రత్యేక కమిషన్‌ను వేస్తున్న నేపథ్యంలో బీసీ కమిషన్ సోమవారం సమావేశం కానుంది. సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై నిర్వహించాల్సిన తదుపరి బహిరంగ విచారణ షెడ్యూలు ఖరారు చేయనుంది.

## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ ఫైర్



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ సీనియర్‌నేత, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై తాజాగా రేవంత్‌రెడ్డి చేసిన ట్వీట్‌పై డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం(నవంబర్ 3)డీకే అరుణ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.'సోనియా గాంధీ పుట్టిన రోజునాడే అన్నీ గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదు. ఒక్క ఇల్లు నిర్మాణం మొదల పెట్టలేదు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారా? రైతు రుణమాఫీ సగం మందికి కాలేదు. సిగ్గులేకుండా రేవంత్ అబద్దాలు చెప్తున్నారు. పక్క రాష్ట్రంలో అక్కడి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఫ్రీబస్ స్కీమ్ ఎత్తేస్తాం అంటున్నారు.గ్రామాలకు బస్సులు బంద్ చేసి తెలంగాణలో ఫ్రీ బస్ అంటున్నారు. మోదీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారు. ఆయన వ్యాఖ్యలపై మాట్లాడడానికి రేవంత్‌రెడ్డికి సిగ్గుండాలి. 500 రూపాయలకే సిలిండర్‌లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ ఉంది. ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లన్నీ కేంద్రానివే. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారు. కానీ ప్రజలు మేల్కొన్నారు. అన్ని అర్ధం చేసుకుంటున్నారు.రైతు భరోసా లేదు. కౌలు రైతులకు,కూలీలకు సాయం దిక్కు లేదు.

అమ్మాయిలకు స్కూటీలు ఎటు పాయే.50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి చేయించారో బయట పెట్టండి. చెప్పిన మాట నిలబెట్టుకోకుండ దబాయించాలని చూస్తున్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదు.కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు'అని డీకే అరుణ మండిపడ్డారు.

## మమ్మల్ని జైల్లో వేస్తారా.. ఆలస్యం ఎందుకు?



హైదరాబాద్: విద్యుత్ కమిషన్ చైర్మన్ మదన్ బీ లోకూర్ ఎప్పుడు పని చేశారో తమకు తెలియదని.. విచారణ చేయకుండా నివేదిక ఎలా ఇస్తారంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యుత్ కమిషన్ విచారణ పూర్తి చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా చెప్పిందని.. తమ వివరణ ఛైర్మన్ తీసుకోలేదన్నారు.కమిషన్ వేస్తున్నట్లు సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించారు. కమిషన్ విచారణ పూర్తి అయితే అసెంబ్లీలో వివరాలు బయట పెట్టాలి. కేసీఆర్ ముందు చిల్లర వేషాలు వేయలేరు. మమ్మల్ని జైల్లో వేసే ఆలోచన వస్తే ఆలస్యం ఎందుకు?. మమ్మల్ని జైల్లో పెట్టడానికి భయపడుతున్నారా?" అంటూ జగదీష్‌రెడ్డి మండిపడ్డారు."విద్యుత్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే ప్రజల ముందు పెట్టు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చినందుకు జైల్లో పెడతారా? నివేదికలో ఏమీ ఉండదని ముందే లీకులు ఇస్తున్నారు" అని జగదీష్‌రెడ్డి చెప్పారు.'

## తెలంగాణలో నూతన విద్యుత్ పాలసీ




2లో

## ఢిల్లీ నేస్తం- అవినీతి హస్తం..



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రజాపాలన అని పొద్దుకుపదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు అంటూ కాంగ్రెస్ నేతలపై సెటైర్లు వేశారు. అలాగే, తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కిరాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు అంటూ మండిపడ్డారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తాజాగా ట్విట్టర్ వేదికగా..అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వాళు కాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళ్లుపాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్ళి వలసలకు పచ్చజెండా ఊపినవాళు తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లుప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లుసీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారుసుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారుఒక మీటింగ్ లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశం - మరో మీటింగ్ లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలుప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఏకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరం పై కమిషన్ లు వేసి విచారణ చేస్తున్న మీపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలిఢిల్లీ నేస్తం - అవినీతి హస్తం అంటూ ఘాటు విమర్శలు చేశారు.

అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వాళ్లుకాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళు పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్ళి వలసలకు పచ్చజెండా ఉపినవాళ్లుతెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు.

# రైతులను నట్టేట ముంచారు.

సిద్దిపేట: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రైతులను నట్టేట ముంచారు. రాష్ట్రంలో రైతుల వడ్లు కొనే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, రైతులకు బోనస్ ఇవ్వరు.. రైతుబంధు ఇవ్వరు అని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస? నేతలకు పని తక్కువ.. కోతలు ఎక్కువ. రైతులకు సంచులు పంపే తెలివి లేదా?. హైదరాబాద్‌లో కూర్చోవడం కాదు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. సీఎం రేవంత్ ఒక్కసారైనా ధాన్యం కొనుగోళ్లపై రివ్యూ చేశారా?. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు లేదు.. వడ్లకు బోనస్ లేదు. తెలంగాణలో వడ్లు కొనే దిక్కు లేదు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలి. 30 శాతం వడ్లు దళారులు కొన్నారు. ఎలక్షన్ కన్నా ముందు రైతు ఓట్లు అన్ని నాకే కావాలన్నారు. నెల రోజులైనా సంచులు ఇవ్వలేదు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ట్రయల్ రన్






## ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**దామరచర్ల,నవంబర్ 03,మన సాక్షి:**

దామరచర్ల మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయి ఇందులో భాగంగా యూనిట్ వన్ ట్రైల్ రన్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ప్రారంభించారు. ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. యాదాద్రి పవర్ స్టేషన్ స్టేజి వన్ లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును గ్రిడ్ కి అనుసంధానం చేస్తూ స్విచ్ ఆన్ చేసి అనంతరం రామగుండం నుంచి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కి బొగ్గు తరలించే రైలును యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ దగ్గర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ విద్యుత్ కేంద్ర అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఓసి సీఎం రేవంత్ రెడ్డి





## మిర్యాలగూడలో కుట్రలు కుతంత్రాలు చెల్లవు

## నల్గొండ జిల్లా మిర్యాలగూడ బీసీ గర్జనలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**మిర్యాలగూడ, నవంబర్ 03, మన సాక్షి:**

రేవంత్ రెడ్డి చివరి ఓసి ముఖ్యమంత్రి, మిర్యాలగూడలో బిఎల్ఆర్ ఆఖరి ఓసి ఎమ్మెల్యేనని, మిర్యాలగూడలో కుట్రలు కుతంత్రాలు చెల్లవని ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న జోస్యం చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 వరకు జరిగిన బిసి గర్జన సభలో ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలో డిప్యూటీ సిఎం, మంత్రుల కార్యక్రమం పెట్టింది బిసి గర్జనను విఫలం చేయడానికేనన్నారు. తీన్మార్ మల్లన్న పని తనం నచ్చకుంటే వెంటనే రాజీనామా చేస్తా. పని తనం మంచిగా లేదంటే ఈ క్షణం రాజీనామా చేస్తానన్నారు. పిడికెడు మంది లేనోల్లు ఓసి ఎమ్మెల్యేలను రాజకీయ సమాధి చేస్తాను. బిసి గుర్రాలు జాడించి కొడితే గల్లంతు అవుతారన్నారు. తమిళనాడు అసెంబ్లీలో 8 మంది ఓసిలు, మిగిలిన వారంతా బిసిలే ఉన్నారన్నారు, ఆ పరిస్థితి తెలంగాణలో రావాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. 119 సభలు పెడతామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు బిసిలు అండగా ఉంటారన్నారు. నరేంద్ర మోడీ కులగణన చేస్తారా కుర్చీ వదులుకుంటారా లేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేర ప్రజల సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సభ వేదికకు తీన్మార్ మల్లన్న తదితరులను ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా బిసి నేత టీ.అర్జున్ ఆధ్వర్యంలో తీసుకు వచ్చారు. సభలో మాట్లాడిన వారు తీన్మార్ మల్లన్నను సిఎంగా చూడాలని అన్నారు. సభకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, బిసి నాయకులు తమ్ముడబోయిన అర్జున్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ఐఎఎస్ మాజీ అధికారి చిరంజీవులు, రజిని, ప్రొఫెసర్ లక్ష్మణ్, వెంకట్ రాజులు, పుట్ట మల్లన్న, కుమారస్వామి శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజి ఎమ్మెల్సీ పూల రవీందర్, ఆకుల లలిత, చెరుకు సుధాకర్, వట్టే జానయ్యయాదవ్, పిల్లి రామరాజు యాదవ్, విద్యుత్ ఉద్యోగుల బిసి నేత ప్రేమ్ కుమార్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కోల సైదులు, మారం శ్రీనివాస్, ఎ.నాగార్జున చారి, ఈశ్వరచారి, పాల్గొన్నారు.

# తెలంగాణలో నూతన విద్యుత్ పాలసీ

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

**మిర్యాలగూడ, నవంబర్ 3, మన సాక్షి :**

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ -1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో వై టి పి ఎస్ యూనిట్- 2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు .

త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని ,రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ ,పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికల తో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు ,ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు . మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు .ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు.అంతకుముందు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్ ను ప్రారంభించారు . రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు వై టి పి ఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కే.జయవీర్ రెడ్డి ,వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టి పి సి సి ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# ఉత్సాహంగా సాగిన ప్రెస్, పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**విజేతగా నిలిచిన పోలీస్ జట్టు**

**బ్యాటింగ్ బౌలింగ్ చేసి ఉత్సాహపరిచిన ఎస్పీ.**





**నారాయణపేట టౌన్, నవంబర్ 03 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారంపోలీసు టీం వర్సెస్ ప్రెస్ టీం మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ప్రెస్ టీమ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 97 పరుగులు చేసింది. మ్యాచ్ చివర్లో ఎస్పీ బౌలింగ్ చేయాగా డి పి ఆర్ ఓ. రషీద్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పోలీస్ టీమ్ ఎస్పీ , అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరచారు. మ్యాచ్ మొత్తం హెూరా హెూరీగా కొనసాగి చివరి వరకు ఉత్కంఠంగా సాగి పోలీసు టీమ్ 14 ఓవర్లు రెండు బాల్స్ లో 98 రన్స్ చేసి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్పీ రెండు టీంలను అభినందించారు. పోలీస్ టీం లో కృష్ణ ఎస్సై నవీద్ 41 రన్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే పోలీస్, ప్రెస్ కు మధ్య మంచి సంబంధాలు స్నేహపూర్వక వాతనం ఉండేందుకు ఈ క్రికెట్ పోటీ ఎంతోదోహదపడుతుందన్నారు. నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం మీడియా మరియు పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని జర్నలిస్టులకు పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలని అన్నారు. క్రికెట్ మ్యాచ్ ఆడడానికి మరియు వీక్షించడానికి వచ్చిన మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేత జట్టుకు, రన్నర్ జట్టుకు, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ క్రీడాకారునికి ట్రోఫీని అందించి ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి. రియాజ్, డి.ఎస్.పి. ఎన్ లింగయ్య, ఆర్ఎస్ఐ శివశంకర్, ఆర్ ఐ.నరసింహ, సీఐ రామ్ లాల్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రాముడు, టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘు గణప మధుకర్, సంజీవ్ ప్రకాష్, ఆనంద్ గౌడ్, నక్క శ్రీనివాస్, ముజాహిద్ సిద్ధికి తో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పోలీసు బృందం, ఫిజికల్ డైరెక్టర్లు కథలప్ప మౌలాలి,శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నారాయణపేట టౌన్ , నవంబర్ 03 మన సాక్షి:-**



నారాయణపేట మండలం కోటకొండ గ్రామం లో పంచాయితీ కార్యాలయం దగ్గర ఆదివారం నారాయణపేట పి.ఎస్. సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం. ప్రసాద్ శెట్టి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో కోటకొండ చుట్టుపక్కల గ్రామాలైన తిరుమల పూర్,అభంగా పూర్,బండగొండ, భూనేడు,ఇతర తండాల ప్రజలు దాదాపుగా 300 మందికి 3500/- రూపాయల విలువగల బి.ఎం.డి. పరీక్షను ఉచితంగా నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్లు మా ఆరోగ్యం పట్ల ఇంత శ్రద్ధ తీసుకొని మా ప్రాంతానికి వచ్చి సేవ చేయడం చాలా గొప్ప విషయమని మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం. ప్రసాద్ శెట్టి మరియు వారి సతీమణి డా. దీపికా శెట్టి ని అభినందించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గత మూడు సంవత్సరాలుగా నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఈ ప్రాంతపు ప్రజలకు వైద్యాన్ని అందించి అందరికీ వైద్యం పట్ల అవగాహన కల్పించి,ఆరోగ్యంగా వుంచడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్,భాజపా ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెంచే శ్రీనివాస్,సి.పి.ఐ. ఎం.ఎల్. జిల్లా కార్యదర్శి బి.రాము, కాశినాథ్,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజన్ రావ్,యాదగిరి మరియు పి.ఎస్. సునంద మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది మరియు కోటకొండ పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల, నవంబర్ 03.మన సాక్షిబీ**

కుల్కచర్ల మండల కేంద్రంలోని పిఏసిఎస్ డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించి నష్టపోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షులు బోలుసాని భీమ్ రెడ్డి, బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎంఏ జలీల్, మాజీ ఎంపీటీసీ సిహెచ్ ఆనందం, రవీందర్, జోగు వెంకటయ్య, కృష్ణారెడ్డి, మహేష్, బుచ్చిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, జంగయ్య, నర్సింలు, అంతారం మాజీ సర్పంచ్ దగ్గుల కృష్ణయ్య, వెంకటయ్య, శంకర్ నాయక్, రాములు, వినోద్, విష్ణు, శంకర్, గోపాల్, అంగడి రాజు, భరత్, శ్రీను మరియు పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



**జగిత్యాల, నవంబర్ 3 (మన సాక్షి):**

యువతను మత్తులో చిత్తు చేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్నట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల రాజీవ్ బైపాస్ మీదుగా ముగ్గురు వ్యక్తులు స్కూటీపై గంజాయి తరలిస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జక్కుల మధు, రాచర్ల వంశీ, నలిమెల మధు నుంచి స్కూటీని, గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం న్యాయమూర్తి ముందు హాజరు పర్చగా జైలుకు తరలించినట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు.

# శ్రీశైలానికి బస్సు సర్వీసు ప్రారంభం

**నారాయణపేట టౌన్, నవంబర్ 03 మనసాక్షి :-**



నారాయణపేట ఆర్టీసీ డిపో నుండి శ్రీశైల పుణ్యక్షేత్రానికి బస్సు సర్వీసును ఆదివారం డిపో మేనేజర్ లావణ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి కలిసి ప్రారంభించారు. డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు నారాయణపేట నుండి బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీశైలం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీశైలం నుండి బయలుదేరుతుంది అన్నారు. మహిళలకు ఉచితంగా అందిస్తున్న ఉచిత బస్సు పథకం ఈ డీలక్స్ బస్సుకు వర్తించదని డిపో మేనేజర్ లావణ్య తెలిపారు. శ్రీశైలంనకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు ,కౌన్సిలర్ సలీం , మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, చిట్టి మాధవరెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటీ సభ్యులకు డిసిసిబి అండగా ఉంటుంది

## సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,



**కుల్కచర్ల, నవంబర్ 03,మన సాక్షి:**

పార్టీని నమ్ముకొని , పార్టీ జెండా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెలికిచర్ల గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ తెలుగు పెద్ద నర్సింలు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని సొసైటీ బ్యాంకు నుండి అంత్యక్రియల నిమిత్తం కొరకై 9,000/- ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అధ్యక్షతన సీఈవో బక్కారెడ్డి నగదు అందించడం జరిగింది. అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన



**మాడుగులపల్లి,నవంబర్ 03,మన సాక్షి:**

మాడుగులపల్లి మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించి కొనుగోలు కేంద్రంలో గత పది రోజుల క్రితం నుండి పోయాగా ఇంతవరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదు రైతులు వాపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి త్వరగా ప్రారంభించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు బొమ్మకంటి నరసింహ,మండల ప్రధాన కార్యదర్శి ఇంటికాల జాన్ రెడ్డి, సీతారాం రెడ్డి, మండలా ఇంచార్జ్ రమణ ముదిరాజ్ పాల్గొన్నారు.

# పది జిల్లాల సిక్లిగర్ (సిక్కు) సంఘం అధ్యక్షునిగా సర్దార్ రంజీత్ సింగ్



**లక్షటిపేట్ నవంబర్ 03 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లో స్థానిక ఈ గురునానక్ గార్డెన్ లో పది జిల్లాల సిక్లిగర్ (సిక్కు) కుల సంఘం లో జరిగిన సమావేశంలో లక్షెట్టిపేట్ పట్టణానికి చెందిన సర్దార్ రంజీత్ సింగ్ ను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్ సింగ్ మాట్లాడుతూ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న వివిధ జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు, నేను ఈ పదవిని సమర్థవంతగా నిర్వహిస్తూ, మన సంఘం లో ఏమైనా సమస్యలను ఉంటే ప్రభుత్వం దృషకి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా నా వంతుగా కృషి చేస్తాను అని తెలిపారు. ఈ అధ్యక్ష పదవి ( ఆదిలాబాద్, కొమురం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట) అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం లో పది జిల్లాల సిక్లిగర్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మల్లికార్జున దేవాలయ అభివృద్ధికి విరాళం

**ధర్మారం : నవంబర్ 03 (మన సాక్షి ప్రతినిధి)**




పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో గత కొన్నేళ్ల క్రితం గుట్ట పైన నెలువైవున్నా శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నరు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పుట్ట తిరుపతి యాదవ్. తన వంతు గా మల్లన్న స్వామికి 31,116 .రూపాయల ను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ద్యాగేటిశంకరయ్యకు ఆదివారం నాడు నగదు అందించాడు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేగటి శంకరయ్య ఆవుల రాజేశం. తిరుపతి పాల్గొన్నారు.

# కార్తీక మాసోత్సవాలకు శివాలయం ముస్తాబు

**మేళ్లచెరువు,నవంబర్ 03,మన సాక్షి:**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శివాలయంలో నేటి నుండి జరగనున్న కార్తీక మాసోత్సవాలకు ఆలయం ముస్తాబైంది. నెల రోజుల పాటు జరగనున్న ఉత్సవాల కోసం ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రతి సోమవారం భక్తులకు అన్న సంతర్పణ జరగనుంది. ఇప్పటికే ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



# బిసిల రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తాం

## - డిసిఎంఎస్ మాజి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్

**సూర్యాపేట,నవంబర్ 03,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రములో 50 నుండి 60 శాతం వున్న బిసిలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని డిసిఎంఎస్ మాజి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంఎల్సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరుగుతున్న బిసి గర్జన సభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి వెయ్యిమందితో వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలె విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో బిసిల రిజర్వేషన్ లను 33 శాతం నుండి 23 శాతం కు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలలో ఇడబ్ల్యు ఎస్ కోటాను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన జివో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డెబ్బై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలు అనేక రంగాలలో దగా పడినారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం అనేకమంది బిసి నాయకులు ప్రాణ త్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని బిసిల రాజ్యాధికార సాధన కోసం బిసి సంఘాలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో బిసిలకు రాజ్యాధికారం సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, మీర్ అక్బర్, మాజి సర్పంచ్ మల్లయ్య, ముక్కాల సుమన్, లింగస్వామి, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కరుణాకర్, పగిళ్ల శరత్, శోభన్ గౌడ్, శ్రీకాంత్, లింగాల సైదులు, దోసకాయల ఫణి నాయుడు, బొమ్మగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్మీ షరీఫ్

## పట్టణంలో గ్యార్మీ జెండాతో ఊరేగింపు



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి,నవంబర్ 03 మనసాక్షి:**

ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గ్యార్మీ వేడుకలను ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసేపాక్ చిల్లా వద్ద ముస్లింల మత గురువు హజ్రత్ సయ్యద్ జహిర్దిన్ షా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపును నిర్వహించారు.అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు దువా నిర్వహించారు.బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో తన స్వగృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదర్సా దారులు ఉలుం అన్వరే ముస్తఫా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ కరిం,మజీద్ అధ్యక్షులు గౌస్ మైనోద్దిన్, మహమ్మద్ సిరాజ్,మహమ్మద్ హబీబ్,సయ్యద్ అఫ్రీదీ, సయ్యద్ ఫర్దిన్, సయ్యద్ ఇర్ఫాన్, యండి మహబూబ్, అహ్మద్,అక్బర్,మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కుమార్,లు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి, నవంబర్ 03 మనసాక్షి:**

ఆరోగ్యశ్రీ లో లేని వైద్య సేవల ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని కెఎన్ఆర్ యవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ పేర్కొన్నారు.ఆదివారం ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ తాండ కీ చెందిన వాడిత్యవత్ పట్టికీ 15000 వేలు వాడిత్యవత్ దేవియా కీ 15000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్బంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ పేదలకు వరం సీఎం సహాయ నిధి అని పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం గురించి అలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి ఎల్ఓసిని సీఎం సహాయ నిధి చెక్కులు గాని కల్వకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో భాధితులకు స్వల్ప వ్యవధిలోనే చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్,కౌశిక్, సంతోష్,రమేష్,విజయ్,పీర్యా,పాండు,లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ: జిల్లా కలెక్టర్



**కనగల్ నవంబర్ 03, మన సాక్షి:**

తేమ శాతం 17 కు మించకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని అదేరోజు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం రాత్రి కురిసిన వర్షం వల్ల నల్గొండ జిల్లా, కనగల్ మండలం ,పొనుగోడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిందని తెలియగా ఆదివారం కలెక్టర్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఒకవేళ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా, ఎత్తు ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లయితే కొనుగోలు కేంద్రంలోకి వర్షానికి నీరు రాకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు తేమశాతాన్ని నమోదు చేయాలని, రిజిస్టర్ లను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో లారీలు సరిగా ఏర్పాటు చేయనట్లయితే కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయ కమిటీ ఎన్నిక



**నాగార్జునసాగర్ ,నవంబర్ 03, మన సాక్షి:**

నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని డౌన్ పార్కు ముత్యాలమ్మ కాళికాదేవి దేవాలయ నూతన కమిటీని ఆదివారము నాడు ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి ,నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆలయ కమిటీ అధ్యక్షులుగా మంజుల జనార్ధన్ ను ప్రధాన కార్యదర్శిగా మంద రఘువీర్ బిన్నీ ,కోశాధికారిగా సభావత్ చంద్రమౌళి నాయక్ , ఉపాధ్యక్షులుగా అల్లూరి శ్రీనివాస్ , మేకల సాగర్ రెడ్డి ,మునావత్ శివ నాయక్ ,కేశవ్ మౌని, వెంకటేశ్వర్లు గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా భూష రాజుల కృష్ణయ్య ,మేకల వెంకటయ్య , కమిటీ సభ్యులుగా మల్లేపల్లి సైదిరెడ్డి ,గోలి పరమేష్ , పిన్నింటి అప్పారావు , తంగరాజు, పల్లెవోలు రమణ ,రుద్రారం దుర్గయ్య ,రావూరి దేశ నాయక్ , పగిడిమర్రి యోహాను ,పోలోజు శ్రీనివాస చారి , హీరే కార్ జాంగిర్ ,మంగళగిరి వెంకోజి , మాయ కోటి నాగార్జున, అంతటి నిరంజన్ గౌడ్ ,హరిచంద్ర6 నాయక్, కుర్ర హనుమాన్ నాయక్ ,పందిర్ల బాబు , సత్య నారాయణ, జటావత్ బాలు నాయక్ ,స్టీరింగ్ కమిటీ సభ్యులుగా మరిపూడి శ్రీనివాసు, పత్తి రాంబాబు ,కొల్లి రామకృష్ణారెడ్డి, మద్దుకూరి రాంబాబు ,మాయ కోటి శంకర్ ,కారంపూడి విష్ణుమూర్తి ,హెరే కార్ రమేష్ జి ,వల్లెపు నాగార్జున , జానపాటి రాము యాదవ్ , కందిగంటి ఉదయ్ కుమార్ గౌడ్ ,వేముల సాంబశివ, నెట్వర్క్ నరేందర్ లను ఎన్నుకున్నారు.

# బిసి గర్జనకు తరలివెళ్లిన నాయకులు



**శాలిగౌరారం,నవంబర్ 03,మన సాక్షి:**

మిర్యాలగూడ లో ఆదివారం నిర్వహించిన బీసీ గర్జనకు శాలిగౌరారం మండలం నుంచి పెద్ద ఎత్తున బిసి కులాల నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బండపెల్లి కొమరయ్య, బుడిగే శ్రీనివాస్, తాలూరి వెంకన్న,వేముల పర్వతాలు,బొల్లికొండ గణేష్, భూపతి శ్రీనివాస్, దునక వెంకన్న, చిల్లంశెట్టి సాయి గణేష్, బొల్లికొండ సందీప్ పాల్గొన్నారు.

# మాల ఉద్యోగుల స్వాభిమాన సభకు తరలి వెళ్లిన నాయకులు

**చింతపల్లి,నవంబర్ 03,మన సాక్షి:**



షెడ్యూల్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చలో నల్లగొండ మాల ఉద్యోగుల స్వాబి మానసభకు ఆదివారం చింతపల్లి మండల ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి కన్వీనర్ గాదర్ జంగయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎక్స్ రోడ్ పై ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాల ఉద్యోగుల స్వాబి మాన సభకు వాహనాలలో తరలి వెళ్లారు. ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధంగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నల్లవెల్లి సంజీవ, గోరేటి సాలయ్య, వెంకట్ రాములు, నిమ్మ వీరయ్య, నిమ్మ చంద్రయ్య, నల్లవెల్లి సైదులు, నాగటి వెంకటేష్, నల్లవెల్లి ప్రభాకర్, నల్లవెల్లి రామకృష్ణ, కూన వెంకటయ్య, కూన పరమేష్ , గంటల ఆంజనేయులు తదితరులు నల్లగొండకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# సాగర్ టు శ్రీశైలం లాంచి ప్రయాణం సక్సెస్

## ఆహ్లాదకరమైన అనుభూతి అంటున్న పర్యాటకులు

**నాగార్జునసాగర్, నవంబర్ 03, మన సాక్షి :**



నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీప్రయాణం సక్సెస్ అయినట్లుగా టూరిజం అధికారులు తెలిపారు. శనివారం నాడు 40 మంది ప్రయాణికులతో నాగార్జున సాగర్ నుండికృష్ణా నది జరాశయంలో శ్రీశైలానికి బయలుదేరిన లాంచీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి సాగర్ కు చేరుకుంది. రెండు సంవత్సరాల తర్వాత ప్రారంభమైన సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణంఎటువంటి ఆటంకాలు లేకుండా సక్సెస్ అవడంతో టూరిజం అధికారులుఆనందాన్ని వ్యక్తం చేశారు. సుమారు 6 గంటల పాటు సాగర్ నుండిశ్రీశైలానికి మరో 6 గంటలు శ్రీశైలం నుండి నాగార్జున సాగర్ కుజలాశయంలో లాంచీ ప్రయాణం కొంత బోరు అనిపించిన పచ్చునినల్లమల్ల అడవుల మధ్యన కృష్ణమ్మ ఒడిలో అలల మధ్యన తమకెంతోఆహ్లాదాని మధురానుభూతిని నింపిందని హైదరాబాద్ మియాపూర్నుండి వచ్చిన పర్యాటకుల బృందం తెలిపారు. ప్రస్తుతం ప్రయాణికులను సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీలో చేరవేసి మరల అక్కడి నుండి సాగర్ కు తీసుకు వస్తున్నామని త్వరలోనే శ్రీశైలంలో పర్యాటకులకు రూములు,దైవదర్శనం లాంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నంచేస్తున్నామని తెలంగాణ టూరిజం అధికారులు తెలిపారు.

# జయచంద్రారెడ్డిచే గ్రామాలకు బస్సు ప్రారంభం



**మదనపల్లి, నవంబర్ 3, మన సాక్షి :**

ఐదేళ్ల క్రితం ఆగిపోయిన ఆర్టీసీ సర్వీసును మళ్లీ పునరుద్ధరించారు. ఆదివారం ఉదయం ఈ బస్సును నియోజక వర్గ ఇన్చార్జి డి. జయ చంద్రారెడ్డి గ్రామస్తుల ఆనందం మధ్య ఆర్సి కురవపల్లిలో ప్రారంభించారు. మండల టిడిపి కీలక నాయకులు రుద్ర బాలకృష్ణ, మాజీ సర్పంచ్ రుద్ర సరస్వతి ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారుల నేతృత్వంలో దీన్ని ప్రారంభించారు. వివిధ వర్గాల వారికి ఈ బస్సు సౌకర్యంగా ఉండగలరని జయచంద్రా రెడ్డి అన్నారు. విద్యార్థులకు రైతులకు వివిధ వృత్తుదారులకు వరమన్నారు. ముఖ్యంగా సిటిఎం రైల్వే స్టేషన్ కు వెళ్లే వారికి ఎంతో సౌకర్యం గా ఉండగలదన్నారు. దూర భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రుద్ర బాలకృష్ణ చొరవవను మెచ్చుకున్నారు. మట్లి వారిపల్లి గ్రామానికి ఏది కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామానికి ఏది అవసరమో గుర్తించాలన్నారు. పదిమందికి మేలు జరిగే ఏ పనైనా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# బౌద్ధమ ఆలయాలలో సబ్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

**అడవిదేవులపల్లి,నవంబర్ 03,మన సాక్షి:**



ఆదివారం అడవిదేవులపల్లి గ్రామ శివారులోని కృష్ణా నది తీరాన ఉన్న బౌద్ధమ దేవాలయాలలో కొలువైయున్న పంచాయతన పార్వతీ పరమేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి, సూర్యనారాయణ స్వామివార్లను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు ఎడవల్లి రఘురామ శర్మ,అనంత కృష్ణ శర్మ వారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆశీర్వాచనం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట తహసిల్దార్ సురేష్ బాబు,జవహర్ లాల్,హరిబాబు,మిర్యాలగూడ మండల ఆర్ఐ రామకృష్ణ,బండి నాగేశ్వరరావు,పసుపులేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్జనకు బయలుదేరిన బీసీ నాయకులు

**వేములపల్లి నవంబర్ 3 మన సాక్షి**



మండలంలోని పలు గ్రామాల నుండి మిర్యాలగూడలో ఆదివారం జరిగిన బీసీ గర్జన మహాసభకు బస్సులలో బీసీ గర్జన మహాసభకు బిసి నాయకులు పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో400 మంది బీసీ గర్జనకు బయలుదేరడం జరిగింది. వివిధ గ్రామాల బిసి నాయకులు, కార్యకర్తలు అభిమానులు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బారి పాండు , పందుల పెద్ద సైదులు, కొలిపాక సత్యం, బొమ్మగాని కనకయ్య, వడ్డగాని సూరయ్య,కొమ్మనబోయిన ఆంజనేయులు, బొమ్మగాని మంగమ్మ, కొమ్మనబోయిన మంగమ్మ ఆంజనేయులు, మామిడి అర్జున్, తండు అంజయ్య, అయితే గాని నాగయ్య, గుడుగుంట్ల సైదులు, బొమ్మగాని గోపి మరియు గ్రామ బీసీ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగినది.

# విద్యార్థుల గురించే ఆలోచించే కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెంచినం

## పిల్లలు బాగా చదువుకొని ప్రపంచంతో పోటీ పడాలి: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**సూర్యాపేట,నవంబర్ 03,మన సాక్షి:**





విద్యార్థుల గురించి తమ ప్రభుత్వం ఆలోచన చేసిందని అందుకే దీపావళి కానుకగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం దీపావళి పండుగ రోజు 7.50 లక్షల మంది నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్, కాస్మోటిక్స్ చార్జీలు ఒక్కసారిగా 40 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుందామని ఆ మేరకు ఆదేశాలు విడుదల చేశామని తెలిపారు. మూడు నుంచి ఏడవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు రూ.950 నుంచి రూ.1330కి పెంచామని, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు రూ.1100 ఉండగా వాటిని రూ.1540కి పెంచామని తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థుల మెస్ చార్జీలు రూ.1500 ఉండగా రూ. 2100 పెంచామన్నారు. నేటి మన బిడ్డలే రేపటి పౌరులు వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదివే బాలికలకు 55 రూపాయల నుంచి 175 రూపాయల వరకు పెంచామన్నారు. బాలికలకు 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న కాస్మోటిక్ చార్జీలు రూ. 75 నుంచి రూ. 275 కు పెంచామన్నారు. బాలురకు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉన్న కాస్మోటిక్ చార్జీలు రూ. 62 నుంచి రూ.150 కి పెంచామన్నారు. 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి కాస్మోటిక్స్ చార్జీలను రూ. 62 రూపాయల నుంచి రూ. 200 పెంచామన్నారు. పేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చైనా భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సభలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆనందంతో చప్పట్ల ద్వారా హర్షం వెలబుచ్చారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ రమేష్



**రామసముద్రం నవంబర్ 03, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆదివారం సీఐ కె రమేష్ తనిఖీ చేశారు . స్టేషన్ పరిసరాలను,రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. సీఐ రమేష్ మాట్లాడుతూ అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా, రౌడీయుజం ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని సీఐ హెచ్చరించారు. మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు.పోలీస్ సిబ్బంది ముందుంటారన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జనజీవానికి ఆటంకాలు లేకుండా చూసేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలం లోని కర్ణాటక సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక పోలీస్ లను పెట్టామని సీఐ తెలిపారు. అక్రమ మద్యం, జూదం పై నిఘా ఉంచామన్నారు.కొత్త వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టామని . ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ లపై ఉందన్నారు. ఈతనిఖీల్లో సీఐ కె రమేష్ తో పాటు ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్సై వెంకటసుబ్బయ్య,సీఐ రమేష్ కు వివరణ తెలియజేశారు.అసాంఘిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎక్కడా ఎటువంటి సమస్య లు రాకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ప్రతిరోజు మా సిబ్బంది తో కలిసి కర్ణాటక భార్డర్ లో తనిఖీ నిర్వహించడం, పలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రామ ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోరాదని వారికి సలహాలు ఇస్తున్నామని సీఐ కి తెలిపారు.

## రజక అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నిక



**మఠంపల్లి,నవంబర్ 03,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకర్గంలోని మటంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో రజక కులస్తుల అన్నదాన సత్రం భవన నిర్మాణ నూతన కమిటీని ఆదివారం రజకసత్రం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మట్టపల్లి రజక అన్నదాన సత్రం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు గా సట్టు నాగేశ్వరావు, సలహాదారులు చిలకరాజు దశరథ, పొనుగోటి కోటయ్య, రేపాకుల గంగాశంకర్, అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య ,ట్రెజరరీ ఆడిట్ కమిటి దుగ్గి గురువర్మ, దాచేపల్లి నరసింహస్వామీ, నిమ్మల,అలవాల ఉపేందర్,ఉపాధ్యక్షులు చిక్కల్ల లింగయ్య, పొనుగోటి రంగా, కేథారపు వేంకటేశ్వర్లు, పెద్దారపు శంకర్, చిలకరాజు అజయ్ కుమార్, చిత్తలూరి సునీత, సట్టు ఎల్లయ్య, సహాయ కార్యదర్శులుగా ఉద్దగిరి శ్రీను, నిమ్మల శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, పిల్లుట్ల కనకయ్య, ఉల్లెందుల రమణ, ఇండిరాల కలమ్మ, జూపల్లి శ్రీనివాస్, ప్రచార కమిటీ ఇందిరాల నాగరాజు, పాలెల్లి అంజయ్య, భూమా శ్రీను, ఇందిరాల రామక్రిష్ణ, చూడూరు అంజమ్మ, ఎల్లుట్ల అంజయ్య కమ్మంపాటి శ్రీను, కొమర్రాజు నాగయ్య,ప్రెస్ కమిటి దుగ్గి ఉషశ్రీ, కొమర్రాజు అంజి, సట్టు వేంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రాంతం నుండి రజక సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం వితరణ చేయడం హర్షణీయం



**సూర్యాపేట,నవంబర్ 03,మన సాక్షి:**

అత్యంత మహిమాన్వితమైన కార్తీక మాసములో అన్నప్రసాదం వితరణ చేయడం ద్వారా భక్తులు అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందుతారని స్థానిక శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ బెలిదె శ్రీనివాసులు అన్నారు. కార్తీక మాసములో రెండవ రోజు శనివారం నాడు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం నందు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబరు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇతర స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ జ్యోతి దంపతులు, వారి కుమార్తెలు శ్రావణి, అపూర్వ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం నందు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జెపిటి స్వామి, సంకురి శెట్టి చంద్రశేఖర్, శ్రీనివాస రెడ్డి, పయిడిమర్రి కేశవులు, పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

## 5న జరిగే ఆటో కార్మికుల మహా ధర్నాకు కదలిరండి

**సూర్యాపేట,నవంబర్ 03,మన సాక్షి:**



ఆటో కార్మికుల సమస్యలపై నవంబర్ 5 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా జరుగు ఆటో కార్మికుల మహా ధర్నా కు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు కదలిరావాలని జిల్లా ఆటో కార్మికుల యూనియన్ అధ్యక్షులు కుర్రీ సైదులు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటోలపై జీవనోపాధి పొందుతున్న లక్షలమంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధికి 12 వేలు ఇస్తామని 9 నెలలు గడుస్తున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మన హక్కులు సాధించుకొనుటకు జరుగు మహాధర్నాని విజయవంత ము చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న అధ్యక్షతన ఈ మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు ఖుషి వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ సెమినార్ ను విజయవంతం చేయండి



**సూర్యాపేట,నవంబర్ 03,మన సాక్షి:**

అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు – మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రమాదం – వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ పిలుపు నిచ్చారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కమిటీ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ గోడ పత్రిక (పోస్టర్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేత కు గురై పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది అని అన్నారు.వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రం లో అధికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న జిల్లా కమిటీ సభ్యులు లింగంపల్లి రాజు షబ్బీర్ లలిత స్వప్న మంగమ్మ వైభవ్ పాల్గొన్నారు.

## గల్లంతైన తండ్రీ కొడుకుల ఆచూకీ లభ్యం..!

### - వేర్వేరు చోట్ల కాలువ నీటిలో ఇద్దరి మృతదేహాలు

**కనగల్,నవంబర్ 03, మన సాక్షి:**



ఎమ్మార్పీ ప్రధాన కాలువలో గల్లంతైన తండ్రీకొడుకుల ఆచూకీ ఆదివారం లభ్యమయింది. ఇద్దరి మృతదేహాలు కాలువలో లాభ్యమయ్యాయి. నల్లగొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపురంలో తండ్రీకొడుకులు గ్రామ సమీపంలో ఉన్న ఏఎంఆర్పీ కాలువలో ఈతకు వెళ్లి శనివారం గల్లంతైన సంగతి విధితమే. సురవరం దామోదర్, అతని కొడుకు ఫణీంద్ర వర్మ ఇద్దరూ కాలులో పడి గల్లంతయ్యారు. అప్పటినుంచి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కనగల్ పోలీసులు, దామోదర్ బంధువులు ప్రధాన కాలువ వెంట గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం మొదటగా దామోదర్ మృతదేహం గుండ్లపల్లి సమీపంలో కాలువలో బయటపడగా, తదుపరి ఫణీంద్ర వర్మ మృతదేహం కోదండపురం సమీపంలో ఏఎంఆర్పి ప్రధాన కాలువలో లభ్యమయింది.ఇరువురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రీ కొడుకులు ఇద్దరు విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కనగల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగిత్యాల,నవంబర్3,(మన సాక్షి):**

జగిత్యాల పట్టణంలోని వికెబి గార్డెన్ లో ఆదివారం శారద విద్యానిలయం ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువా, మేమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డల కిరణ్, సిరిపురం శ్రీనివాస్, పెండెం మహేందర్, లవంగ రాజేందర్, మోగులోజి ప్రవీణ్, రాచర్ల భూషణ్, చంద శ్రీనివాస్, రాగిల్ల వెంకటేష్, తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్, కరబూజ రవీందర్, దొంతుల ప్రవీణ్, బోగ ప్రవీణ్, కట్లకుంట శంకర్, ముల్క శైలజ, అంబటి మాధవి, శిరిష, శశికళ, సూచిత్ర, రోజ పాల్గొన్నారు

## న్యాయ చైతన్యంపై అవగాహన కలిగి ఉండాలి

**నేలకొండపల్లి, నవంబర్ 3 మన సాక్షి:**

న్యాయ చైతన్యం' పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పారా లీగల్ వాలంటీర్ యం. నాగమణి సూచించారు. మండలం లోని గొల్లపాడు లో జిల్లా న్యా సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత న్యాయ సహాయం పై ఆదివారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారికి, "మానవ అక్రమ రవాణా బాధితులు, స్త్రీలు, పిల్లలు,మతిస్థిమితం లేనివారు, అవిటివారికి, సామూహిక విపత్తు, హింసాకాండా, కుల వైష్యమాలు, అతివృష్టి, అనావృష్టి భూకంపాలు, పారిశ్రామిక విపత్తులు వంటి విపత్తులలో చిక్కుకున్న వారికి న్యాయ సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయం పొందటానికి అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. పిల్లల అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులు కార్డులను చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పారా వాలంటీర్స్ బి. సుశీల, యండి. రంజాన్బీ పాల్గొన్నారు.






## యువతలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

క్యాన్సర్ రేట్ పెరిగిందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రధానంగా 50 ఏళ్లకంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో క్యాన్సర్ కేసులు పెరిగాయని స్పష్టం చేసింది. నెట్‌వర్క్ ఓపెన్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు పెరిగాయాని స్పష్టం చేసింది. అధ్యయనం ప్రకారం, యువతలో అత్యధిక సంఖ్యలో క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపింది. పెద్దప్రేగు క్యాన్సర్‌తో సహా జీర్ణశయాంతర క్యాన్సర్‌లు, అన్ని రకాల క్యాన్సర్‌ల కంటే.. 14.80% ఎక్కువగా పెరుగుతున్నాయి. పరిశోధన ఏమి గుర్తించింది.. ఈ పరిశోధనలో 2010 నుంచి 2019 మధ్య కాలంలో 50,000కు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. దీనిలో 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న క్యాన్సర్ పేషెంట్స్‌పై ముందస్తుగా దృష్టి సారించింది. ఈ కాలవ్యవధిలో 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో క్యాన్సర్ రేటు పెరిగిందని గుర్తించారు. ఇది సంవత్సరానికి సగటున 0.28% పెరుగుదల ఉంది. అపెండిక్స్ క్యాన్సర్ కేసులు 252% పెరిగాయి, పిత్త వాహిక క్యాన్సర్లు 142% పెరిగాయి, గర్భాశయ క్యాన్సర్లు 76% పెరిగాయని ఈ అధ్యయనంలో గుర్తించారు.

**మహిళల్లో ఎక్కువ..**

మహిళల్లో సగటున 4.4% క్యాన్సర్ కేసులు పెరిగినట్లు ఈ అధ్యయనంలో గుర్తించారు. అయితే పురుషులలో 4.91 శాతం క్యాన్సర్ రేట్ తగ్గింది. యాభై ఏళ్లు పైబడిన వారిలో క్యాన్సర్ నిర్ధారణ రేట్లు తగ్గాయని గుర్తించారు. ముప్పైల్లో... క్యాన్సర్ రేటు పెరిగిందని కనుగొన్నారు. యువకులలో జాతి ఆధారంగా పరిశీలించినప్పుడు.. అమెరికన్-ఇండియన్ లేదా అలాస్కా స్థానికులు, ఆసియన్లలో క్యాన్సర్ రేటు ఎక్కువగా ఉంది. శ్వేతజాతీయులలో వృద్ధి రేట్లు స్థిరంగా ఉంది, నల్లజాతీయులలో తగ్గింది.

# బెండకాయల్ని రెగ్యులర్‌గా తింటే...











బెండకాయలు.. వీటిని ఎక్కువగా తింటారు. ఈ కూరగాయతో కూర, సాంబార్, రసం ఇలాచేసుకుని తింటారు. ఎక్కువగా వీటిని కూరలా చేసుకుని తింటారు. అయితే, వీటిని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో పూర్తిగా తెలుసుకోండి.

పోషకాలు.. బెండకాయలో విటమిన్ ఎ ఉంటుంది. కాబట్టి, ఇది కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. అదే విధంగా విటమిన్ కె స్ట్రోక్ వంటి సమస్యలు దూరమవుతాయి. ఇందులో కాల్షియం ఉంటుంది. ఇవి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాదు, ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

క్యాన్సర్ కణాలు.. బెండకాయలు బాడీలో మంటను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాల్లో మంటని తగ్గిస్తాయి. ఇది శరీరం నుండి ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో, శరీరంలో మంటను తగ్గించంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా, బెండకాయల్లో క్యాన్సర్ కణాలను చంపి, వాటిని అభివృద్ధి చెందకుండా చేసే సామర్థ్యం ఉంది. కాబట్టి. వీటిని తీసుకోండి.

కొలెస్ట్రాల్ తగ్గడం.. కొలెస్ట్రాల్‌తో ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో ఫైబర్ కీ రోల్ పోషిస్తుంది. అందుకే ఫైబర్ ఎక్కువగా ఉన్న బెండకాయల్ని తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ఎందుకంటే ఫైబర్ తీసుకుంటే కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, ఎక్కువగా తినరు. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

జీర్ణ సమస్యలు.. నేటి కాలంలో చాలా మంది జీర్ణ సమస్యలతో బాదపడతారు. అలాంటి వారికి గుండెల్లో మంట, ఎక్కువగా ఆమ్లత్వం, గుండెల్లో మంట వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. కానీ, జీర్ణ సమస్యల్ని తగ్గించడంలో బెండకాయలు బాగా పనిచేస్తాయి.

జిగురు తగ్గాలంటే.. అదే విధంగా, బెండకాయల్ని వండడానికి చాలా మంది ఇష్టపడరు. అందుకు కారణం. అందులో జిగురు ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే వీటిని ముక్కలుగా కట్ చేసి కాసేపు ఫ్యాన్ కింద ఆరబెట్టండి. ఆ తర్వాత దీనిని వండండి. అదే విధంగా, వీటిని వండే ముందు కాసేపు ఫ్రై చేయండి. దీంతో జిడ్డు అనేదే ఉండదు.



శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో పండ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అందుకే ఆయా సీజన్లలో.. దొరికే పండ్లను తప్పక తినాలని నిపుణులు సూచిస్తారు. పండ్లలో మనకు మేలు చేసే విటమిన్లు, పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫోలిక్ యాసిడ్, సూక్ష్మపోషకాలు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. అయితే, ఆరోగ్యానికి మంచిదని పండ్లు అతిగా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అదేవిధంగా, అధిక కేలరీలు, ఫైబర్, గ్లూకోజ్ అధికంగా ఉండే పండ్లు తప్పుడు కలయికతో రోజులో తప్పుగా తీసుకుంటే, అది బరువు పెరగడానికి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోండి..

# త్వరగా బరువు తగ్గుతారు..



బరువు తగ్గాలనుకునే వారు, కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు.. లో గ్లైసెమిక్ పండ్లు తీసుకోవాలని సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ఎ.ఎస్. రోహిణి పాటిల్, అన్నారు. మీ డైట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే.. బెర్రీలు, చెర్రీస్, యాపిల్స్, బేరి, దానిమ్మ వంటి పండ్లు తీసుకోండి. ఈ పండ్లు చక్కెరను రక్తప్రవాహంలోకి మరింత నెమ్మదిగా విడుదల చేస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, బరువు పెరగడానికి దోహదపడే స్పైక్‌లను నిరోధించడంలో సహాయపడతాయి.

ప్రొటీన్‌తో మిక్స్ చేసి తీసుకోండి.. మీరు పండ్లను సమతుల్యంగా, సంతృప్తికరంగా చేయడానికి, వాటిని ప్రొటీన్‌తో కలిపి తీసుకోవాలి. గ్రీక్ పెరుగు, కాటేజ్ చీజ్ పండ్లతో, నట్స్ వంటి ప్రొటీన్ రిచ్ ఫుడ్స్‌తో పండ్లు తీసుకుంటే.. ఆకలి కంట్రోల్‌లో ఉంటుంది, మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.



ఖాళీ కడుపుతో తినొద్దు.. పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉన్నా.. వాటిని ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నివారించడానికి, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు తృణధాన్యాలు కలిగి ఉన్న సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తినండి. పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినా, వీటిలో సహజ చక్కెరలు, కేలరీలు అధికంగా ఉంటాయి. మీరు బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, పోర్షన్ కంట్రోల్‌లో ఉంచుకోండి. సిఫార్సు చేయబడిన సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి, రోజంతా వివిధ రకాల పండ్లను ఆస్వాదించండి.

పండ్లు మీదే ఆదారపడకండి.. మీ డైట్‌లో కేవలం పండ్లు మాత్రమే తీసుకుంటే ఆరోగ్యానికి హాని జరుగుతుంది. అదనపు పోషకాలు, ఫైబర్ కోసం మీ భోజనంలో చేర్చుకోండి. ముక్కలు చేసిన పండ్లను సలాడ్‌లకు జోడించండి, స్మూతీస్‌లో కలపండి, తృణధాన్యాలు లేదా వోట్మీల్ కోసం టాపింగ్స్‌గా ఉపయోగించండి.





# ఎక్సర్‌సైజ్ తర్వాత స్నానం చేస్తున్నారా.. ఈ టిప్స్ మీకోసమే..



చెమటలు కక్కే వర్కౌట్ చేశాక చాలా మంది ఏంచక్కా స్నానం చేస్తారు. దీంతో హ్యాపీగా రిలాక్స్ అయినట్లుగా ఫీల్ అవుతారు. జిమ్ వెళ్ళి వచ్చాక స్నానం చేస్తే బాడీ పెయిన్స్ కూడా తగ్గుతాయి. మరి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

వర్కౌట్ తర్వాత.. ఫుల్ బాడీ వర్కౌట్ తర్వాత చల్లని, గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల బాడీ త్వరగా రికవరీ అవుతుంది. మనం జిమ్‌కి వెళ్ళినా, ఇంట్లోనే వర్కౌట్ చేసినా.. కండరాల్లో మార్పులు వస్తాయి. నొప్పులు కూడా ఉంటాయి. అయితే ఈ సమస్యల్ని తగ్గించేందుకు వర్కౌట్ తర్వాత రెస్ట్ అవసరం. స్నానం చేస్తే ఆ విశ్రాంతి మీకు లభిస్తుంది.

చెమట దూరం.. అయితే, వర్కౌట్ చేసినప్పుడు చాలా మంది చెమటలు పట్టి ఇబ్బందిగా ఫీల్ అవుతారు. అలాంటప్పుడు ఆ సమస్యని దూరం చేసేందుకు, చర్మ సమస్యలు దూరమవ్వడానికి స్నానం చేయడం మంచిది. స్నానం చేస్తే శారీరకంగా, మానసిక రిలాక్స్ అవుతుంది. హ్యాపీగా నిద్రపడుతుంది.


ఐస్ బాత్.. వర్కౌట్ తర్వాత ఐస్ బాత్ చేయడం చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. దీని వల్ల నొప్పులు తగ్గుతాయి. శరీరంలో మంటను తగ్గించి రక్త ప్రవాహాన్ని మెరుగ్గా చేస్తుంది. దీంతో నొప్పులు తగ్గిపోతాయి. వర్కౌట్ చేసినప్పుడు అయిన గాయాలు, కాళ్ళు, చేతుల నొప్పుల నుంచి ఐస్ బాత్ హెల్ప్ చేస్తుంది. అయితే, మన దేశంలో ఇంకా ఐస్ బాత్ గురించి ఎవరికీ తెలియదు. దీనిని మీరు ట్రై చేయాలంటే ముందుగా డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.



వేడినీటితో స్నానం.. ఇక వర్కౌట్ తర్వాత వేడి నీటితో స్నానం చేస్తే లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. గోరువెచ్చని నీరు కండరాలు, కీళ్ళ నొప్పులని తగ్గిస్తుంది. రక్తప్రసరణని మెరుగ్గా చేస్తుంది. అలాగే కండరాలకి అవసరమైన ఆక్సీజన్ లభిస్తుంది. ఇవే కాకుండా వేడి నీటితో స్నానం చేస్తే బీపి తగ్గుతుంది.

నష్టాలు.. వేడి నీటితో స్నానం చేస్తే శరీరంలో మంట తగ్గదు. వాపులు పెరుగుతాయి. వేడి నీటితో స్నానం చేస్తే బాడీ డీహైడ్రేట్ అవుతుంది. గుండె జబ్బులు ఉన్నవారికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, ముందుగా అసలు ఏ నీటితో స్నానం చేయాలనేది మీ డాక్టర్‌ని కలిసి కనుక్కోవడం మంచిది.





# కొవ్వులు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయ్..











మీరు తినాల్సిన ఫుడ్స్ ఇవే..! కొవ్వు.. అనగానే మన ఆరోగ్యానికి చెడు చేస్తుంది, అనే అలోచనలో ఉంటాం. అయితే, శరీరం కొవ్వును ఒక ఇంధనంలా ఉపయోగించుకుం టుంది. కొవ్వు చర్మం అడుగున, అవయవాల్లోనూ, ప్రతీ కణం చుట్టూరా కొవ్వు కణజాలం స్టోర్ అయి ఉంటుంది. మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ ఉంటుంది. జీవక్రియలకు ఊతమిచ్చే ఎన్నెన్నో హార్మోన్ల ఉత్పత్తిని కొవ్వు ప్రేరేపిస్తుంది. కణ నిర్మాణం కొవ్వులో కరిగే విటమిన్ల శోషణలో కొవ్వు కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, మన డైట్ సరిపడా ఫ్యాట్స్ కూడా తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఇది మితిమీరితేనే అనర్థాలకు దారితీస్తుంది.

కొవ్వుల్లో రకాలు.. సంతృప్త కొవ్వులు.. ఈ కొవ్వులు సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. ఇవి ఎక్కువగా మాంసం, పాలు వంటి జంతు ఉత్పత్తులలో, కొబ్బరి నూనె, పామాయిల్ నూనెలో కనిపిస్తాయి. సంతృప్త కొవ్వులను మితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె సమస్యల ముప్పును పెంచుతుంది.

మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. ఈ కొవ్వులు గది ఉష్ణోగ్రత వద్ద ద్రవ రూపంలో ఉంటాయి. ఆలివ్ నూనె, అవకాడోలు, నట్స్‌లో ఇవి కనిపిస్తాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి హెల్తీ ఫ్యాట్స్, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మన డేట్‌లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్.. వీటిలో ఒమేగా -3, ఒమేగా -6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కూరగాయల నూనెలు, నట్స్‌లో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ట్రాన్స్ ఫ్యాట్స్.. ఇవి హైడ్రోజనేషన్ అనే ప్రక్రియ ద్వారా కృత్రిమంగా ఏర్పడే కొవ్వులు. ఇవి కొన్ని ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫ్రైడ్ ఫుడ్స్‌లో కనిపిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయని, గుండె సమస్యలు వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. వీటికి దూరంగా ఉండటమే మేలు అని సూచిస్తున్నారు. శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

మన ఆహారంలో సంతృప్త, ట్రాన్స్‌ఫ్యాట్‌లను మితంగా తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. చాలా వరకు అసంతృప్త కొవ్వులను తీసుకోవాలని అంటున్నారు.

ఒక రోజులో ఎంత ఫ్యాట్ తీసుకోవచ్చు.. ఎంత కొవ్వు తీసుకోవాలనేది.. వ్యక్తిగత ఆహార అవసరాలుపై ఆధారపడి ఉంటుంది. మీ రోజువారి కేలరీ ఇన్‌టేక్‌లో 20-35 శాతం వరకు ఫ్యాట్స్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను తగ్గించి.. మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఉదాహరణకు, మీరు 2,000 కేలరీల ఆహారం తీసుకుంటే, మీరు దాదాపు 40-55 గ్రాముల కొవ్వును తీసుకోవచ్చు.

ఇవి బెస్ట్ ఆప్షన్.. అవకాడోలు, నట్స్, విత్తనాలు,కొవ్వు చేపలు (సాల్మన్, మాకేరెల్, సార్డినెస్) వంటి అసంతృప్త కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకోండి ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉన్న నూనెలను వంట చేయడానికి, డ్రెస్సింగ్ కోసం ఉపయోగించండి.

పోర్షన్ కంట్రోల్ చేయండి.. ఫ్యాట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దీని దృష్టిలో ఉంచుకుని మితంగా తీసుకుంటేనే మేలు. సిఫార్సు చేసి సర్వింగ్ పరిమాణాలకు కట్టుబడి ఉండండి. ఆహారంలో సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్‌ను పరిమితం చేయండి. వేయించిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండండి.

ఎక్కువగా తింటే.. ప్రమాదమే.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఆహారంలో కొవ్వు ఎక్కువగా తీసుకుంటే.. ఊబకాయం, గుండె సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కొవ్వు ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్, అలాగే లివర్ సమస్యలపై ప్రభావం చూపే గట్ ఆరోగ్యం, జీవక్రియను కూడా ప్రభావితం అవుతుంది.

# కొత్త రిలీజ్ డేట్ ఇదేనా?



ప్రభాస్ నాగ్ అశ్విన్ కాంబోలో రాబోతోన్న కల్కి 2898 ఏడీ మూవీ గురించి వచ్చే ప్రతీ అప్డేట్ ఎంతగా వైరల్ అవుతుంటుందో అందరికీ తెలిసిందే. ఈ మూవీలో దీపిక పదుకొణె, అమితాబ్, కమల్ హాసన్ వంటి వారంతా నటించారు. ఈ మూవీని ముందుగా మే 9న విడుదల చేయాలని భావించారు. కానీ ఎన్నికల సందర్భంగా ఈ చిత్రాన్ని వాయిదా వేయాలని అనుకుంటున్నారట. ప్రభాస్, దీపిక పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి భారీ తారాగణంతో నాగ్ అశ్విన్ కల్కి 2898 ఏడీ సినిమాను సిన సంగతి తెలిసిందే. అశ్వనీదత్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించాడు. తనకు లక్కీ డేట్‌గా ఉండే మే 9న ఈ మూవీని విడుదల చేయాలని అనుకున్నాడు. కానీ ఎన్ని కలు వచ్చి పడటంతో సినిమాను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంత వరకు సినిమాను వాయిదా వేయబోతోన్నామని మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. కానీ తప్పకుండా పోస్ట్ పోన్ అవుతుందని మాత్రం అంతా అనుకుంటున్నా రు. మే 9న జగదేక వీరుడు అతిలోక సుందరి, మహానటి వంటి చిత్రాలను రిలీజ్ చేసి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టాడు. ఇక తమకు కలిసి వచ్చే ఆ డేట్‌నే కల్కి సినిమాకు ఎంచుకున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ కే సినిమాకు ఎన్నికలు అడ్డం పడ్డాయి. మే అంతా కూడా ఎన్నికల హడావిడే ఉంది. అందుకే ఈ సినిమాను వాయిదా వేయాలని అనుకుంటున్నారట. అయితే మరీ ఎక్కువ రోజులు వాయిదా వేయడం కూడా మంచిది కాదనే ఉద్దేశంలో యూనిట్ ఉందట. అందుకే మే 30న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ మేరకు నెట్టింట్లో ఈ కొత్త రిలీజ్ డేట్ చక్కర్లు కొడుతోంది. మరి చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి. ఏది ఏమైనా ఈ మూవీతో వరల్డ్ వైడ్‌గా ప్రభాస్ సత్తాను నాగ్ అశ్విన్ చాట బోతోన్నాడు. ఈ మూవీ మహా భారతం పీరియడ్ నుంచి మొదలుకొని 2898 సంవత్సరం వరకు సాగుతుందని తెలుస్తోంది. మైథాలజీ, టైం ట్రావెల్ కథ అంటూ ప్రాజెక్ట్ కే మీద ఎన్ని వార్తలు వచ్చాయో అందరికీ తెలిసిందే.

# కొత్త జోడీ దొరికింది!





తేజకు జోడీగా రితికా నటించబోతుందని సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. టాలీవుడ్‌లో మొదటి సూపర్ హీరో కాన్సెప్ట్‌తో వచ్చిన హనుమాన్ సినిమాతో తేజ సజ్జా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. సంక్రాంతి కానుకగా వచ్చిన హనుమాన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ విజయాలు సాధించిన సినిమాల జాబితాలో చేరి పోయింది. హనుమాన్‌కి సీక్వెల్ కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఆ గ్యాప్‌లో తేజ సజ్జా ఓ భారీ కమర్షియల్ ఎంటర్ టైనర్ ను చేసేందుకు సిద్ధం అయ్యాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో తేజ సజ్జా హీరోగా నటించబోతున్న ట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చింది.అదే సినిమాలో మరో హీరోగా మంచు మనోజ్ నటించబోతున్నాడు. ఇద్దరు హీరోలు కలిసి నటించబోతున్న భారీ మల్టీ స్టారర్ మూవీ లో హాయ్ నాన్న మూవీలో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ రితికా నాయక్ ను ఒక హీరోయిన్‌గా ఎంపిక చేయడం జరిగింది. తేజ కు జోడీగా రితికా నటించబోతుందని సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. హాయ్ నాన్నకు ముందు అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో కూడా హీరోయిన్‌గా నటించిన రితికా నటించి మెప్పించింది. రితికా తెలుగులో ముందు ముందు భారీ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. అందంతో పాటు నటనతో అలరించే సత్తా ఈ అమ్మడి సొంతం. అందుకే తేజతో నటించబోతున్న ఈ సినిమా హిట్ అయితే ముందు ముందు స్టార్ హీరోలకు జోడీ కట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి మన సూపర్ హీరో తేజకి కొత్త జోడీ దొరికింది.

# ఇదొక సంచలనం

పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ మూవీ ఇప్పుడు మాలీవుడ్‌లో సంచలనంగా మారింది. తెలుగులోనూ ఈ మూవీకి మంచి ప్రశంసలు వచ్చాయి. కానీ ఇలాంటి సినిమాలు థియేటర్లు తెలుగు ఆడియెన్స్ అంతగా ఆదరించరన్న సంగతి తెలిసిందే. కానీ మాలీవుడ్‌లో మాత్రం ఈ మూవీ రికార్డులు క్రియేట్ చేస్తోంది. మలయాళంలో ప్రస్తుతం వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లు వస్తున్నాయి. ప్రేమలు, మంజుమ్మల్ బాయ్స్ ఆల్రెడీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాయి. వంద, రెండు వందల కోట్ల క్లబ్బులో జాయిన్ అయ్యాయి. అలా ఇప్పుడు స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా కూడా రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఈ మూవీ గత నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన సంగతి తెలిసిందే. తెలుగులో ఈ సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీకి తెలుగులో మంచి ప్రశంసలు దక్కాయి. అయితే ఇక్కడ మాత్రం కలెక్షన్లు చెప్పుకునే రేంజ్‌లో అయితే రావడం లేదు. కానీ "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా 9 రోజుల్లో వరల్డ్ వైడ్ గా 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసి రికార్డులు క్రియేట్ చేసింది. వరల్డ్ వైడ్ గా 1720 స్క్రీన్స్ లో "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా రన్ అవుతోన్న సంగతి తెలిసిందే. మాలీవుడ్‌లో వంద కోట్లు కొల్లగొట్టడం అంటే ఇండస్ట్రీ హిట్లు అన్న మాటే. ఈ ఏడాది వరుసగా అక్కడి మేకర్లు హిట్ల మీద హిట్లు కొడుతున్నారు. పృథ్వీరాజ్ సినిమాలకు అక్కడ మంచి గిరాకీ ఉంటుంది. ఇక ఈ మూవీ ఇప్పుడు సక్సెస్ ఫుల్ గా ఫస్ట్ వీక్ కంప్లీట్ చేసుకుని రెండో వారంలోకి అడుగుపెట్టింది. రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద మంచి ఆదరణ పొందుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించిన విషయం విధితమే. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ తో పాటు హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటించారు.



# అభిమాని కోసం సక్సెస్ మీట్‌కి 'దేవర'!



ఇప్పుడు ఎన్టీఆర్ తనపై ఇంతటి అభిమానం కనబరుస్తున్న సిద్ధు జొన్నలగడ్డ కోసం సక్సెస్ మీట్ లో పాల్గొనెందుకు సిద్ధం అయ్యాడు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. త్వరలోనే దేవర సినిమా షూటింగ్‌ను ముగించి వార్ 2 సినిమా షూటింగ్‌కి జాయిన్ అవ్వాలని ఎన్టీఆర్ భావిస్తున్నాడు. ఇలాంటి సమయంలో కూడా తన అనుకున్న వారికి, తనను అభిమానించే వారికి కావాల్సినంత సమయంను ఎన్టీఆర్ ఇస్తూనే ఉంటారు. తాజాగా విశ్వక్ సేన్ మరియు సిద్దు జొన్నలగడ్డ ను కలిసిన విషయం తెల్సిందే. ఇద్దరికి కూడా ఎన్టీఆర్ అంటే చాలా అభిమానం. ఆ విషయాన్ని చాలా సందర్భాల్లో వారు చెప్పుకొచ్చారు. అలా తమ అభిమాన నటుడిని నిర్మాత నాగ వంశీతో కలిసి విశ్వక్ సేన్ మరియు సిద్దు లు కలిసి కొద్ది సమయం సరదాగా గడిపారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ అంటూ ఫోటోలు కూడా షేర్ చేసిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఎన్టీఆర్ తనపై ఇంతటి అభిమానం కనబరుస్తున్న సిద్దు జొన్నలగడ్డ కోసం సక్సెస్ మీట్‌లో పాల్గొనెందుకు సిద్ధం అయ్యాడు. టిల్లు స్క్వేర్ సక్సెస్ మీట్ లో ఎన్టీఆర్ పాల్గొనబోతున్నా డు. సిద్దు జొన్నలగడ్డ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొంది ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన టిల్లు స్క్వేర్ మూవీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 8 రోజుల్లో దాదాపుగా వంద కోట్ల రూపాయల వసూళ్లు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం సినిమాకు భారీ సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకు న్నారు. ఆ సక్సెస్ మీట్‌కు ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరు అవ్వబోతున్నాడు. సిద్దు కు తనపై ఉన్న అభిమానం కోసం దేవర ఈ మీట్ కు వచ్చేందుకు ఓకే చెప్పి ఉంటాడు.

# అన్ని కోట్లు ఇస్తున్నారా?



అవును అక్షరాల 10 కోట్లకు పైగానే పారితోషికం తీసుకుంటుందిట. దక్షిణాది పారితోషికంతో పొల్చితే అక్కడ రెట్టింపు అందుకుంటుందని తెలుస్తోంది. నేచురల్ పెర్ఫార్మర్ సాయిపల్లవి ఎంతటి ప్రతిభావంతురాలన్నది చెప్పాల్సిన పనిలేదు. కటౌట్ కాకపోయినా తనలో ఉన్న కంటెంట్ తో రాణిస్తోన్న నటి ఆమె. అందుకే ఎంత మంది కొత్త భామలొచ్చినా ఆమెకి పోటీ కాదనే చెప్పాలి. నెంబవర్ వన్ రేసులో ఎంతమంది హీరోయిన్లు ఉన్నా! సాయి పల్లవికంటూ ప్రత్యేకమైన ట్రాక్ వేసుకుని ముందు కెళ్తుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కేవలం డీసెంట్ పాత్రల మాత్రమే చేస్తుంది. అందులోనూ నటనకు ఆస్కారం ఉండాలి. ఇలా తనకంటూ కొన్ని నియమ నిబంధనలున్నాయి. ఆ ప్రకారం ముందుకెళ్తుంది. అందుకు తగ్గ అవకాశాలే అమ్మడు అందుకుంటుంది. ఇక్కడ ఆమె ఒక్కో సినిమాని నాలుగు నుంచి ఐదు కోట్లు పారితోషికం అందుకుంటుంది. నిర్మాతల్ని అధికంగా డిమాండ చేస్తోందనిగానీ.... అదనపు భారాలు మోపుతుందని గానీ ఏ నాడు తెరపైకి వచ్చింది లేదు. ఎందుకంటే అమ్మడు ఇండస్ట్రీలో కొన్ని ఎథిక్స్ తో ముందుకెళ్లుంది. ఎంతో డౌన్ ఎర్త్ ఉంటుంది. తాను హీరోయిన్ అనే ఫీల్‌ని పక్కనబెట్టి అందరితో కలిసి పోయే మనస్థత్వం గలది. ఆ రకమైన లక్షణం కూడా పల్లవిని తెలుగు ఆడియన్స్ ని మరింత దగ్గర చేసింది. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ లో 'రామాయణ్'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సీత పాత్రలో నటిస్తోంది. మరి ఈ సినిమాకి అమ్మడు తీసుకునే పారితోషికం ఎంతో తెలిస్తే స్టన్ అవ్వడం ఖాయం. అవును అక్షరాల 10 కోట్లకు పైగానే పారితోషికం తీసుకుంటుందిట. దక్షిణాది పారితోషికంతో పొల్చితే అక్కడ రెట్టింపు అందుకుంటుందని తెలుస్తోంది. మరి డిమాండ్ చేయని హీరోయిన్‌కి అంత ఎందుకు ఇస్తారు? అంటే ఇక్కడ తన మార్కెట్‌ని బాలీవుడ్ పెంచినట్లు సమాచారం. ఇన్ని కోట్లు ఇవ్వండని సాయిపల్లవి అడగలేదుట. తన ప్రతిభని... ఫాలోయింగ్‌ని చూసి దర్శక-నిర్మాతలు ఆమాత్రం చేయాలని నిర్ణయించి ఇచ్చినట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది.

# వైట్ అండ్ వైట్‌లో హాట్ బ్యూటీ!



తెలుగమ్మాయి శోభిత దూళిపాళ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టూ హాలీవుడ్ వయా టాలీవుడ్ మీదగా దూసుకెళ్లిన బ్యూటీ. తెలుగమ్మాయి శోభిత దూళిపాళ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టూ హాలీవుడ్ వయా టాలీవుడ్ మీదగా దూసుకెళ్లిన బ్యూటీ. ఓ తెలుగు నటి ఇంగ్లీష్ సినిమా చేయడం అన్నది నిజంగా ప్రశంసించదగ్గ విషయం. ఎంతో మంది తెలుగు భామలున్నా! ఎవరికీ సాధ్యం కానిది శోభిత సాధ్యం చేసి చూపించింది. సినిమా ఛాన్స్ అనేది ఇండియాలో ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. సొంత భాషలో యాచిస్తేగానీ అవకాశాలు రావు. అలాంటిది ఏకంగా భాషకానీ భాషలో..దేశం కానీ దేశంలో వరల్డ్ లోనే ఫేమస్ అయ్యే హాలీవుడ్‌లో అవకాశం అందుకుని షెభాష్ అనిపించింది శోభిత. ఆమె హాలీవుడ్‌లో మంకీ మ్యాన్ అనే సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 5న ఆ చిత్రం రిలీజ్ అయింది. ఫ్యాన్స్‌కు అనసూయ సూపర్ ట్రీట్ ఇక బ్యూటీ సినిమా ప్రమోషన్ కోసం రకరకాల కార్యక్రమాల్లో పాల్గొంది. తాజాగా అలాంటి ఈవెంట్ కి సంబంధించిన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.

# ఉపాసన బాటలో...



రకుల్ ప్రీత్ ప్రస్తుతం తెలుగులో అంతగా కనిపించడం లేదు. టాలీవుడ్‌లో రకుల్‌కు ఎక్కువగా ఆఫర్లు కూడా రావడం లేదు. ఆమె ఎక్కువగా బాలీవుడ్ మీద ఫోకస్ పెట్టేసింది. అక్కడ అజయ్ దేవగణ్‌తో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చింది. రకుల్ ఈ మధ్యే తన ప్రియుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది. ఇప్పుడు రకుల్ పర్సనల్ లైఫ్‌ను బాగానే ఎంజాయ్ చేస్తోంది. రకుల్ ఎక్కువగా సినిమాలు చేయడం లేదనిపిస్తోం ది. సినిమాలున్నా లేకపోయినా రకుల్ మాత్రం వ్యాయామం, యోగా, వర్కౌట్లను మాత్రం కంపల్స రీగా చేస్తుంటుంది. రకుల్ ఫిట్ నెస్, స్ట్రిక్ట్ డైట్ గురించి మంచు లక్ష్మీ చెప్పిన వీడియోలు ఆ మధ్య బాగానే వైరల్ అయ్యాయి. రకుల్ ఫుడ్ విషయంలో ఎంతో సెలెక్టివ్‌గా ఉంటుందట. ఇప్పుడు రకుల్ ఫుడ్ సీక్రెట్స్ అన్నీ కూడా అభిమానులకు తెలియబోతోన్నాయి. ఉపాసన మాధిరి రకుల్ కూడా ఫుడ్ బిజినెస్, ఫుడ్ కుకింగ్ వీడియోలను చేయబోతోన్న ట్టుగా తెలుస్తోంది.ఈ వేసవి నుంచి అందరికీ ఉపశమనం కలిగించేలా ఏవైనా చిట్కాలు చెబుతుందా? ఆమె ఆహారపు అలవాట్ల గురించి చెబుతుం దా? ఆమె తీసుకునే డైట్‌కు తగ్గ ఫుడ్‌ను అందరికీ నేర్పిస్తుందా? అన్నది చూడాలి. ఉగాది నుంచి మాత్రం షురూ చేస్తున్నట్టుగా చెప్పేసింది. టేస్ట్ ప్లస్ హెల్తీ అంటూ వదిలిన ఈ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. అత్తమ్మ కిచెన్ అంటూ ఉపాసన ఫుడ్ బిజినెస్ ప్రారంభించేసింది. మరి రకుల్ కూడా అలాంటిది ఏమైనా చేస్తుందా? అన్నది చూడాలి. రకుల్ చివరగా అయలాన్ అంటూ శివ కార్తికేయన్‌తో సందడి చేసింది. ఆ మూవీ కోలీవుడ్‌లో ఓ మోస్తరుగా ఆడింది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.